
# సినిమా కథ

కెఎస్వీ. నరసింహమ్




"చొక్కా తొందరగా తొడుక్కోరా, బాబూ, సినిమాకి టైమైపోతోంది —" అంది లోపలి గదిలోంచి సీత. చీరె మార్చుకుంటూంది కాబోలు కొంగుని మునిపంట నొక్కి మాట్లాడినట్టుంది.

రవిగాడు అద్దం ముందు కూర్చుని నీళ్లలో ముంచిన దువ్వెనతో క్రాపు దువ్వుకుంటున్నాడు.

వాచీ చూసుకున్నాను. అయిదూ ఏభై అయిదు.

"టైమైపోయిందా, నాన్నా?" అన్నాడు రవిగాడు అద్దం ముందు నుంచి ముఖం ఇటు తిప్పకనే, క్రాపు నున్నగా దువ్వుకుంటూనే.

"లేదు" అన్నాను ముక్తసరిగా.

రవిగాడి సినిమా ఉత్సాహం చూస్తూంటే నా మనస్సు టక్కున గడచిన కాలంలోకి పరుగెత్తింది.

కాలేజీ సెలవైన ఒక దినం సాయంత్రం ఊసుపోక సినిమాకని వెళ్లి టిక్కెట్టు కొనుక్కున్నాక "సార్, నన్నూ తీసుకెళ్లండి" అనే మాట విని పక్కకి చూశాను.

ఆరేళ్ల కుర్రాడు. తెలివైన ముఖం. నీటుగా లేదు. మురికిగానూ లేదు.

ఉండవలసిన సైజుకన్నా కొంచెం పొట్టిగా ఉన్నాడు.

"ఏమిటీ? !" అన్నాను ఆశ్చర్యంగా.

అపరిచిత అమాయక బాలుడు తడబడలేదు.

"మీతో సినిమాకు వస్తాను, సార్" అన్నాడు. "మీతో వస్తే టిక్కెట్టడగర్లెండి, సార్" అన్నాడు!

ఆశ్చర్యం నుండి నే నింకా తేరుకో లేదు. కుర్రాడి మాటలను ఎక్కువ ప్రయత్నం లేకుండానే అర్థం చేసుకున్నాను.

నాతో వస్తే వాడికి టిక్కెట్టు అవసరం లేదు.

నాతోగాక ఇంకెవరితో వెళ్లినా వాడికి టిక్కెట్టవసరం లేదు. టిక్కెట్టు కొనే ఎవరితోనైనా వాడు ఫ్రీగా వెళ్లచ్చు.

వాడికి సినిమా ఫ్రీయే.

కాని — ఒక్కడూ వెళ్లి ఫ్రీగా చూస్తానంటే..., ప్చ్! — ఒప్పుకోరు.


నేను చిత్రమైన మనిషిని కాను. అందుచేత, చిత్రమైన మనుషులంటే నాకు ఇష్టం.

ఆ ఇష్టంతోనే ఆ సాయంత్రం ఆ తమాషాకు ఒప్పుకున్నాను.

నా అమాయకమైన చిన్న తమ్ముడికి మల్లే నా చిటికెన వేలు పట్టుకుని ఆ కుర్రాడు సినిమా హాల్లోకి దర్జాగా వచ్చేశాడు. జనం ఆట్టే రాని ఆ సినిమాని నా పక్క సీట్లో కూచుని అమితోత్సాహంతో చూశాడు.

చెప్పద్దూ, వాణ్ణి చూస్తే నాకు వింత అనిపించింది. భలే సరదా వేసింది. సినిమా చూడడం మరిచిపోయి వాడి చర్యలను గమనిస్తూ ఉండిపోయాను.

# డాక్టర్ రాజారావు వర్ధంతి



క్రళ కళ కోసమనీ, కళ ఆనందం కోసమనీ అనుకొనే రోజులలో కళ ప్రజల కోసమని ఎలుగెత్తి చాటిన ఆధునిక రంగస్థలాచార్యుడు డాక్టర్ రాజారావు. ఆంధ్రదేశంలో వర్ధిల్లిన మన ప్రాచీన కళారూపాలకు కొత్త రూపాలు అద్ది ఆధునిక ఆశయాల తోరణాలతో ఆవిష్కరించిన ప్రజా నటుడు డాక్టర్‌గారు.

డాక్టర్‌గా, యాక్టర్‌గా, డైరెక్టర్‌గా ప్రజల కోసం జీవితాన్ని ధారపోసిన వారి 10వ వర్ధంతి మద్రాసు వాణీమహల్‌లో ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ రాజబాబు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

తెలుగు నాటక రంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న డాక్టర్ గారి బాలసుందర రావు, శ్రీ వి. కె. ఆర్. జయంతి, శ్రీ మిక్కిలినేని, నటవృద్ధులు శ్రీ నాగయ్యగార్లకు ఈ సందర్భంగా శాలువలు సమర్పించి సత్కరించారు.

నటుడు కాకరాల ప్రెసిడెంటు నివేదిక, తారాకృష్ణ కార్యక్రమాల వివరణ చేశారు.

డ్రామా మ్యూజిక్ వింగ్ ఆధ్వర్యంలో సినీ సంగీత దర్శకుడు శ్రీ బి. గోపాలం ప్రభృతులు లలిత సంగీతం పాడారు. డ్రామా ఫ్రెండ్స్ వింగ్‌కు చెందిన సాయికుమార్ 'మయసభ' ఏకపాత్రాభినయం ప్రదర్శించి పెద్దల ఆశీస్సులు అందుకున్నాడు. బి. సుబ్బలక్ష్మి దశావతారాలు, జానపద నృత్యాలు ప్రదర్శించింది.

శ్రీ రాజబాబు ఆధ్వర్యంలో సన్మానితులకు స్వాగతపత్రాల సమర్పణ జరిగింది. ఆహూతులకు శ్రీ రాజబాబు కృతజ్ఞతలు ప్రకటించడంతో కార్యక్రమం ముగిసింది.

—ఎల్లోరా

చీకట్లో వాడి ముఖం వెలుతురు పువ్వులా వెలిగిపోతూంది.

తెరమీద జరిగే సన్నివేశాల నీడలన్నీ వాడి ముఖం మీద యథాతథంగా కదులుతున్నాయి.

హాస్యగాడి మాటలకీ, చేతలకీ విరగబడి విరగబడి నవ్వాడు. హీరో సాహసాలు చూస్తూ తనే ఆ సాహసాలు చేస్తున్నట్లు సీట్లోంచి లేచి గెంతాడు. తల్లి చచ్చిపోయిన హీరోయిన్ ఏడుస్తూంటే ఊపిరి ఎగబీలుస్తూ వెక్కి వెక్కి ఏడ్చాడు.

మధ్యలో రెండు మూడు సార్లు వాణ్ణి మాట్లాడించడానికి ప్రయత్నించాను. నా వేపు తిరిగి కూడా చూడలేదు వాడు. గట్టిగా భుజం మీద తట్టి ఒకసారి పిలిస్తే విసుగ్గా తల తిప్పి నా వేపు నిర్లక్ష్యంగా 'ఏం కావాలి?' అన్నట్టు చూశాడు. వాడికేగాని అవశక్తి ఉంటే రసభంగం చేసినందుకు నన్నక్కడికక్కడే భస్మం చేసి ఉండేవాడేమో!

కాని, వాడి కృతఘ్నత చూస్తే మాత్రం నాకు మనస్సు చివుక్కుమంది.

చర్రున కోపం కూడా వచ్చింది.

గేటు వాణ్ణి పిలిచి, రహస్యం కాస్తా చెప్పేసి, కుర్రాణ్ణి వెలుపలికి పంపించేస్తే తిక్క కుదురుతుంది అనుకున్నాను.

కాని, ఆ ప్రయత్నం మానుకున్నాను. ఎందుకు?

చిత్రమైన మనుషులంటే నాకు ఇష్టమని ముందే చెప్పాను గదా! ఆ కుర్రాడు నన్ను నిర్లక్ష్యంగా చూడడం కూడా వాడిలోని ఇంకో విచిత్రమని సరిపెట్టుకున్నాను.

ఆ పైన నేను వాణ్ణి మాట్లాడించలేదు గాని, వాణ్ణి గురించే ఏవేవో ఆలోచించుకుంటున్నాను.

ఇంటర్వెల్‌లో ఇద్దరమూ వెలుపలికి వెళ్ళాం.

రెండు టీలు చెప్పాను.

"నా కొద్దండి" అన్నాడు కుర్రాడు తింగున.

ప్రశ్నార్థకంగా చూశాను.

"నేను తాగనండి" అన్నాడు.

మండు కొచ్చింది నాకు. ఏమిటి పిడి దర్జా — అనుకున్నాను.

టీ నేనే తాగాను. సిగరెట్టు వెలిగించాను.

"పోనీ సిగరెట్టు తాగుతావా?" అన్నాను వ్యంగ్యంగా.

"థాంక్స్. అలవాటు లేదండి." ఒక పెద్దమనిషి ఇంకొక పెద్దమనిషికి చెబుతున్నట్టుగా చెప్పాడు.

"ఎలా ఉంది సినిమా?" అని అడిగాను.

కుర్రాడు సీరియస్‌గా పోజ్ పెట్టాడు. ఏదో ఆలోచించాడు. ఇంకేదో లెక్క వేశాడు. తల అడ్డంగా తిప్పాడు. 'ఆఁ పోనీలే' అనుకున్నట్టు తల మళ్ళీ నిలువుగా ఆడించాడు.

"ఫరవాలేదు" అన్నాడు చివరికి.

కొన్ని లక్షల రూపాయల ఖర్చుతో సినీరంగంలోని హేమాహేమీలు నిర్మించిన సినిమా. కుర్రాడు లేత పెదవులతో చప్పరించేశాడు.

'టెరిబుల్ ఫెలోలా ఉన్నాడు' అనుకున్నాను. 'చైనా యుద్ధకాలంలో పుట్టాడు కాబోలు' అని కొత్త థీరీ ఊహించుకున్నాను.

మళ్ళీ సినిమా చూసేప్పుడు కుర్రాడి నుంచి ఒక్క మాటా లేదు. ద్విగుణీకృత ఉత్సాహంతో సినిమా పూర్తిగా చూశాడు.

హాల్‌నుంచి వెలుపలికి వచ్చేశాక— "థాంక్యూ, సార్ — మర్నే వెళతాను" అన్నాడు.

అప్పుడు నాకు ఆకలిగానే ఉంది. కాని, వేళ తప్పినందువల్ల వికారంగా అణిగిపోయిన ఆకలి అది. అందుచేత, ఆ కుర్రాడితో ఇంకా కొంతసేపు గడపాలనిపించింది.

"మీ ఇల్లెక్కడ?" అన్నాను.

"ఆంజనేయస్వామి గుడి పక్కన సందులో."

"పద. నేనూ వస్తాను."

కుర్రాడు నవ్వేశాడు. "నాకేం భయం లేదండి. నే వెళ్ళగలను."

మొండిఘటం. ఒప్పించడం కష్టం. అటునుంచి నరుక్కు రావడమే మార్గం.

"ను వ్వడగ్గానే నే న్నీకు సినిమా చూపించాను కదా! మరి నువ్వు నా మాట వినద్దా? నా కిప్పుడు పనేమీ లేదు. ఏమీ తోచడం లేదు. నీతో మీ ఇంటిదాకా నడిస్తే కొంచెం పొద్దు పోతుంది. పోదాం పద" అన్నాను.

నే ననుకున్నట్టు కుర్రాడు ఏమాత్రమూ కృతఘ్నుడు కాడు. నా సూచనను వెంటనే మన్నించాడు.

సినిమా హాల్ నుంచి కొంత దూరం నడిచాక వాడి వైఖరిలో మార్పు కనిపించింది. నా ప్రమేయం లేకుండా వాడే సంభాషణ మొదలు పెట్టాడు. కొనసాగించాడు. అన్నీ సినిమా సమాచారాలే!

ఊఁ కొడుతూ నడుస్తున్నాను నేను.

నడవడంచేత కాబోలు — హఠాత్తుగా ఆకలి తెలిసి వచ్చింది. అంతలో ఆంజనేయ స్వామి గుడి వచ్చింది. కుర్రాడికి అక్కడొక గుడ్‌బై కొట్టి వెనక్కి మళ్ళదామనుకున్నాను. కాని, సినిమా కబుర్లు చెబుతూనే సందులోకి దారి తీశాడు కుర్రాడు. నేను వింటున్నానా లేదా అని కూడా పట్టించుకోలేదు. వద్దు వద్దనుకుంటూనే వాణ్ణి వెంబడించాను.

ఒక ఇంటి ముందు నడుస్తూ టక్కున ఆగి "ఇదేనండీ మా ఇల్లు" అన్నాడు కుర్రాడు.

"సరే. నే వెళతాను" అని వెనక్కి తిరగా లనుకున్నాను. అంతలో — ఎంతసేపట్నుంచి ఉందోగాని ఆ ఇంటి వసారాలోంచి ఒక మానవాకారం కుర్రాణ్ణి చెయ్యి పుచ్చుకుని గుమ్మం దగ్గరికి లాగింది. వసారా కింద చీకట్లోంచి దభీ దభీ మని శబ్దం వినిపించింది.

"కొట్టకే, అక్కయ్యా. అమ్మోయ్, చచ్చిపోతున్నాను, అమ్మో" అంటూ కుర్రాడు ఏడుపు లంకించుకున్నాడు.

నాకు ఏం చెయ్యడానికీ పాలుపోలేదు.

కుర్రాడు ఏడవడం నేను సహించలేకపోయాను. "కొట్టకండి. ప్లీజ్. ఆగండి" అంటూ ఇంకా చెబుదా మనుకున్నాను.

నా గొంతు విని ఉలిక్కిపడ్డట్టు ఆ వ్యక్తి కుర్రాడి చెయ్యి వదిలెయ్యడం, కుర్రాడు తుర్రున లోపలికి పారిపోవడం— అంతలో — క్షణంలో జరిగిపోయాయి.

"అక్కయ్యోయ్, ఆకలేస్తూంది అన్నం పెట్టు." లోపలినించి అరిచాడు కుర్రాడు.

గుమ్మంలో నిలుచున్న నీడ పంథొమ్మిదేళ్ల ఆడపిల్లగా మారిపోయింది.

"మీ తమ్ముణ్ణి ఏమీ అనకండి. నేనే తీసుకెళ్ళాను సినిమాకి" అన్నాను.

ఆమె కళ్ళు రోషంగా మెరుస్తున్నాయి. కుర్రాణ్ణి కొట్టిన శ్రమతో ఆమె గుండెలు రొప్పుతున్నాయి.

మసక చీకట్లో ఏ ఆడపిల్లనీ చూడకూడదు, చూస్తే మోసపోయే ప్రమాదముంది—అంటూ నా స్నేహితు డొకడు చెప్పేవాడు.

ఆ రాత్రి ఆ ఇంటి ఆ గుమ్మం దగ్గర ఆ వెలుతురూ కాని చీకటీ కాని ఆ వసారాలో ఆ భంగిమలో ఆ ఆడపిల్లను చూసి అందం అంటే ఆమెదే అనుకున్నాను.

అంతలో ఆమె మాట్లాడింది. ఆకతాయి తమ్ముణ్ణి చీల్చి చెండాడెయ్యాలన్నంత కోపం — అలా చెయ్యలేని అసహాయత ... ... రోజూ చూసే మనిషితో చెప్పినట్టు చెప్పింది. "ఎన్నిసార్లండీ చెప్పడం వీడికి? అప్పటికీ నెలకి నాలుగు సినిమాలు చూస్తాడు. నాన్నకి తెలియకుండా అప్పుడప్పుడు నేను కూడా సినిమాలకని డబ్బులిస్తాను — చాలదూ? ఎలా నేర్చుకున్నాడో — ఇలా దొంగ సినిమాలు చూడడం నేర్చుకున్నాడు. ఒక్కోసారి టాకీసు వాళ్ళ దగ్గర తన్నులు కూడా తిని వస్తాడు. అయినా బుద్ధి రాదు." క్షణం ఆగి అంది: "అవునూ, ఈ వెధవను మీరెందుకు తీసుకెళ్లేరు! — నాలుగు తన్ని తగలెయ్యక—పోలీసులకు పట్టిచ్చెయ్యాల్సింది. తోలు బెల్టుతో నాలు గంటిస్తే జన్మలో మళ్ళీ సినిమా మాటెత్తడు."

ఆమె కఠినంగా మాట్లాడుతూంది. కాని, అంత కఠినపు మాటలూ ఎంత నాజూకు పెదవుల మీంచి వస్తున్నాయో తలుచుకుంటే మనసు ఝల్లుమంది.

"కాసిని మంచినీళ్ళిప్పిస్తారా?" అన్నాను నేను అయానంగా. నటన నాకు చేతనౌను. కాని, అప్పుడు నేను నటించలేదు.

ఆమె ముఖం జాలి తెరని దించుకుంది. "అయ్యో, రండి" అంది లోపలికి దారి తీస్తూ.

నేను లోపలికి వెళ్ళేంతలో రివ్వున పరుగెత్తుకెళ్ళి నీళ్ల గ్లాసుతో తిరిగొచ్చింది. ఖాళీ గ్లాసు తిరిగి ఇచ్చేస్తూ ఆమె వేపు నిదానంగా, పరిశీలనగా చూశాను.

నిజంగా ఆవిడ చాలా అందగత్తె. నా మిత్రుడి 'మసక చీకటి' థీరీ పూర్తిగా రైటు కాదన్న మాట!

"అక్కయ్యోయ్, అన్నం వడ్డిస్తావా లేదా?" అని లోపలినించి అరుపు.

సెనలె న సిసింగ్.

"మా తమ్ముడు అలా చేసినందుకు నేను చాలా సిగ్గుపడుతున్నానండీ — మమ్మల్ని క్షమించండి" అని నిజంగా లజ్జతో తలవంచుకుంది. "అన్నట్టు, మీ రింకా భోజనం చెయ్యలేదు కదూ?" అంది.

చేశానని అబద్ధం చెప్పలేకపోయాను.

భోజనంచెయ్యమని ఆవిడ బలవంతం చేసింది. ఆవిడ బలవంతం చెయ్యకుండానే నాకు భోజనం చెయ్యాలని ఉంది. పైకిమాత్రం వద్దని అన్నాను. కాని, ఆమె పెరటి వేపు దారి చూపిస్తే నా కాళ్ళు నా మాట వినకుండా ఆవిడ మాటే విన్నాయి.

ఆ రాత్రికి వాళ్ళు వండుకున్న అన్నంలో నాకూ కొంచెం వాటా చేశారు. తృప్తిగా తిన్నాను. ఆ ఇంట్లోంచి వెలుపలికి వస్తూ ఆమెను ఆపాదమస్తకం చూస్తూ 'ఇదే ఆఖరుసారి చూడడం కాబోలు' అనుకున్నాను.

కాని, ఆ మరునాడే ఆమెను చూశాను.

ఆ క్రిందటి రోజు వాళ్ళింటి పెరట్లో చెయ్యి కడుక్కుంటూ వాచీ అక్కడే మరిచిపోయాను.

వాకిట్లోంచి చూసి నవ్వి లోపలికి వెళ్ళింది. వాచీ తెచ్చి ఇచ్చింది. మళ్ళీ లోపలికి పిలిచింది. కాఫీ ఇచ్చింది.

రాత్రికన్నా పగలు ఆమె అందం ఎక్కువేగాని, తక్కువ కాదని తెలుసుకున్నాను.

ఆ మరుసటి దినం ఏదో పనిమీద ఆ సందులోంచి వెళుతూండగా ఆమె చూసి పిలిచి మాట్లాడింది. ఆ పైన ఒక రోజు నేను ఆంజనేయస్వామి గుడి కెళ్ళగా ఆమె అక్కడ కనిపించింది. మేం మాట్లాడుకున్నాం. ఆ తరవాత ఒక దినం మేం సినిమాకి వెళ్ళాం.



ఒంటి మేడ

ఫోటో—బి. నర్సింగ్ రావు (హైదరాబాదు)

"నాన్నా, నాన్నా, అమ్మ రెడీ, నేను రెడీ." సుపుత్రుడు రవి నా కాలు పట్టి పీకుతున్నాడు.

ఉలిక్కిపడ్డాను.

వాచీ చూసుకున్నాను. ఆరూ అయిదు.

సీత తొందర చేస్తూంది. ముగ్గురం రిక్షాలో సర్దుకున్నాం.

"ఏయ్, రిక్షా తొందరగా పోనీ" అంటూ జబర్దస్తీ చేస్తున్నాడు మాస్టర్ రవి.

"రవిగాడికి టిక్కెట్టు అవసరం లేదు కదండీ" అంది సీత.

"ఏం? అవసరమైతే కొందాంలే" అన్నాను

ఉడుక్కున్నట్టు ఓరగా చూసింది.

* * *

ఎందుకు ఓరగా ఉడుక్కొని చూసింది సీత?

కథలు రాయడం నాకు చేతకాదని నేను నిర్మొహమాటంగా ఒప్పేసుకుంటున్నాను. కాని, మా ఆవిడకూ నాకూ సంబంధించిన ఈ కథలో నాకు తెలిసో తెలియకనో చిన్న సస్పెన్స్ పెట్టాను. ఏమి టా సస్పెన్స్?

సీత నాకేసి ఓరగా చూసిన తరవాత మా మధ్య జరిగిన సంభాషణ చిత్తగించండి.

* * *

"సీతా! ఇప్పు డీ కిలాడీ రవి మనిద్దరి మధ్యా ఇలా సర్కస్ కోతిలా కూచుని ఉన్నాడు. కాని, ఏడాదిన్నర క్రితం ఆ రాత్రి మీ తమ్ముడి వెంట మొదటిసారిగా నేను మీ ఇంటికి వచ్చినప్పుడు ఆ వసారాలో చీకట్లో నువ్వు గుమ్మం దగ్గర, నేను చీడీల దగ్గర నిలబడి ఉన్నప్పుడు— అప్పు డీ రవిగాడు ఎక్కడున్నాడు?"

"ఛీ! ఛీ! ఏం మాటలు ... ..."

"జీవితానికీ సినిమాకూ బోలెడు భేదం ఉందంటారు. అదేమిటో బోధపడదు నాకు. ఈ దినం ఇలా మనిద్దరం ఈ వంశోద్ధారకునితో సినిమాకు వెళతామని — ఆ సాయంత్రం నేను ఒంటరిగా సినిమాకు వచ్చినప్పుడు ఏమాత్రమైనా అనుకుని ఉంటానా? — మనిషి మనుగడ ఇంతే కాబోలు ..."

"మనుగడ మీదే మాట్లాడుతున్నారు—ఆ పిచ్చి కథలు రాయడం వల్లే ఈ లక్షణాలన్నీ వస్తాయి — మీ కెంత తోస్తే అంతే. అయినా, ఈ మగవాళ్లకి ఎన్నిసార్లు చెప్పి మాత్రం ఏం లాభం ఉందీ ... ... ..." ★